
MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక

ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 234 | బుధవారం 16 ఏప్రిల్ 2025 | పేజీలు : 4 | వెల : 3/-






# అవసరాలు తీర్చండి



- నేడు మీరు సాయం చేస్తే.. రేపు దేశం సాధించే విజయాల్లో కీలకంగా ఉంటాం
- స్వర్ణాంధ్ర 2047 ప్రణాళికకు ఊతం ఇవ్వండి
- అండగా నిలవాలని 16వ ఆర్థిక సంఘాన్ని కోరిన సీఎం చంద్రబాబు
- దృఢమైన నిర్ణయాలతో, ఉత్తమ పాలసీలతో పాలన సాగిస్తూ సమస్యలను అధిగమిస్తున్నాం
- రాజధాని లేకపోవడం వల్ల రెవెన్యూ జనరేషన్‌కు అనేక సమస్యలు ఉన్నాయి

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 15 శాతం గ్రోత్ రేట్ లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేసుకుని పనిచేస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రభుత్వం 10 నెలలుగా తీసుకున్న చర్యలు, అమలు చేసిన విధానాల ద్వారా మెరుగైన ఫలితాలు సాధించామని సీఎం అన్నారు. రాష్ట్రంలో అనేక సమస్యలు ఉన్నాయని... దృఢమైన నిర్ణయాలతో, ఉత్తమ పాలసీలతో పాలన సాగిస్తూ సమస్యలను అధిగమిస్తున్నా మని సీఎం అన్నారు. రాజధాని లేకపోవడం వల్ల రెవెన్యూ జనరేషన్‌కు అనేక సమస్యలు ఉన్నాయని సీఎం వివరించారు. ఈ కారణంగానే ప్రజల భాగస్వామ్యంతో ప్రపంచ స్థాయి రాజధాని నిర్మాణం చేపట్టామని రాష్ట్ర పర్యటనకు వచ్చిన 16వ ఆర్థిక సంఘం ప్రతినిధులకు ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు. రాష్ట్ర పర్యటనకు - మిగతా3లో



రెండు రకాల గుర్రాలు..

## గుజరాత్‌లో కాంగ్రెస్ వ్యూహంపై రాహుల్

- కాంగ్రెస్ పార్టీ నైతికస్థైర్యం కోల్పోయినట్లు కనిపిస్తున్నప్పటికీ రాష్ట్రంలో వాళ్లను (బీజేపీ) ఓడిస్తాం
- పార్టీలోని అంతర్గత సవాళ్లను పరిష్కరించేందుకు రాష్ట్రంలో కొత్త నాయకత్వాన్ని పరిచయం చేస్తాం
- ఇప్పుడు జరుగుతున్న పోరాటం కేవలం రాజకీయం పోరాటం కాదని, సైద్ధాంతిక పోరాటం
- ఆర్ఎస్ఎస్, బీజేపీని ఒక్క కాంగ్రెస్ మాత్రమే ఓడించగలదనే విషయం ప్రజలకు తెలుసు

# ఏపీ రాజ్యసభ ఉప ఎన్నికకు షెడ్యూల్ విడుదల

విజయసాయిరెడ్డి రాజీనామాతో ఖాళీ

మే 9న పోలింగ్




**(అంకుశం, అమరావతి, ఏప్రిల్ 16):**

ఏపీలో ఖాళీగా ఉన్న ఒక రాజ్యసభ ఎంపీ స్థానానికి ఉప ఎన్నికకు కేంద్ర ఎన్నికల సంఘం మంగళవారం షెడ్యూల్ విడుదల చేసింది. వైఎస్సార్సీపీ రాజ్యసభ సభ్యుడు వి.విజయసాయిరెడ్డి రాజీనామా చేయడంతో ఖాళీగా ఉన్న ఈ స్థానానికి ఉప ఎన్నిక నిర్వహించను న్నట్లు ఈసీ పేర్కొంది. ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం.. ఈ నెల 22న నోటిఫికేషన్ జారీ చేస్తారు. 29 వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. 30న నామినేషన్ల పరిశీ లన ఉంటుంది. మే 2 వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఇచ్చారు. మే 9న ఉదయం 9 నుంచి సాయంత్రం 4గంటల వరకు పోలింగ్ ఉంటుంది. అదేరోజు సాయంత్రం 5 గంటల నుంచి ఓట్లు లెక్కిస్తారు. 13వ తేదీలోపు ఈఎన్నికల ప్రక్రియ పూర్తికానుంది.

# ఠాకూర్‌కు కీలక బాధ్యతలు

డ్రగ్స్ నిర్మూలన తదితర వాటికి కేంద్ర సంస్థలతో సహకారం బాధ్యతలు

డిల్లీలో ఏపీ ప్రభుత్వ సలహాదారుగా నియమితులైన ఠాకూర్‌కు విధులు, జీతభత్యాల ఖరారు





**(అంకుశం, అమరావతి, ఏప్రిల్ 16):**

రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ఆర్పీ ఠాకూర్‌కు ఏపీ ప్రభుత్వం కీలక బాధ్యతలు అప్పగించింది. డిల్లీలో ఏపీ ప్రభుత్వ సలహాదారుగా ఆయన్ను ఏపీ ప్రభుత్వం ఇటీవల నియమించిన విషయం తెలిసిందే. ఆయనకు కేటాయించిన విధులు, జీతభత్యాల ఖరారు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర విభజన సమస్యలు, మావోయిస్టు వ్యవహారాలు, కేంద్ర హోంశాఖ నుంచి రాష్ట్రాలకు కేటాయించే నిధులు, రాష్ట్రంలో డ్రగ్స్ నిర్మూలనకు కేంద్ర సంస్థలతో సహకారం తదితర బాధ్యతలు నిర్వర్తించాలని మంగళవారం విడుదల చేసిన జీవోలో ప్రభుత్వం స్పష్టం చేసింది. ఢిల్లీలో విధులు నిర్వర్తించే ఠాకూర్‌కు నెలకు రూ.2.50 లక్షల జీతంతోపాటు ఇంటి అద్దె నెలకు రూ.లక్ష, కారు, డ్రైవర్లు, ఇతర అలవెన్సులు, కార్యాలయం, ఐదుగురు ఉద్యోగుల్ని కేటాయించింది. రెండేళ్ల పాటు ఆయన పదవిలో కొనసాగనున్నారు.

# రాజధానిలో టవర్ల నిర్మాణానికి టెండర్ల ఆహ్వానం

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి అమరావతి**



రాజధాని అమరావతి నిర్మాణంలో అత్యంత కీలకమైన సచివాలయ టవర్ల నిర్మాణానికి సీఆర్డీఏ టెండర్లను పిలిచింది. సచివాలయానికి 4 టవర్లు, హెచ్‌వోడీ కార్యాలయానికి ఒక టవర్ నిర్మాణానికి టెండర్లు పిలిచింది సీఆర్డీఏ. హెచ్‌వోడీ టవర్ నిర్మాణానికి రూ.1,126 కోట్లకు టెండర్‌లను ఆహ్వానించింది. అలాగే సచివాలయం 1, 2 టవర్ల కోసం రూ.1,897 కోట్లకు, సచివాలయం 3, 4 టవర్ల కోసం రూ.1,664 కోట్లతో టెండర్లు జారీ చేసింది. మొత్తం 5 టవర్లను రూ.4,668 కోట్ల వ్యయంతో చేపట్టాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. మే 1న సచివాలయ, హెచ్?వోడీ టవర్లకు టెక్నికల్ బిడ్లను సీఆర్డీఏ తెరువనుంది. సచివాలయంలో ఉండే హెచ్‌వోడీలకు సంబంధించి 45 అంతస్థులతో ఒక టవర్ నిర్మాణం, మిగతా టవర్లు 40 అంతస్థులతో నిర్మాణం జరుగనుంది. ఈ సచివాలయం టవర్లన్నీ కూడా డయాగ్రిడ్ స్టక్చర్‌తో నిర్మించాలని సీఆర్డీఏ టెండర్ షెడ్యూల్‌లో పేర్కొంది.

# అనంతలో ఉచిత క్రికెట్ శిక్షణ శిబిరం

- కొడిమి జర్నలిస్ట్ కాలనీలో ఏప్రిల్ 26 నుంచి ఉచిత క్రికెట్ శిక్షణ శిబిరంలి
- 10 సంవత్సరాల నుంచి 25 సంవత్సరాల వరకు పాల్గొనవచ్చు
- జర్నలిస్టు పిల్లలను ఉత్తమ క్రికెటర్లుగా తయారు చేయడమే లక్ష్యం
- ప్రతిభను గుర్తించేందుకే శిక్షణా శిబిరం
- మచ్చా రామలింగారెడ్డి రాష్ట్ర అధ్యక్షులు చైర్మన్, ఏపీ స్పోర్ట్స్ డెవలప్మెంట్ ట్రస్ట్






**అంకుశం స్పోర్ట్స్ ప్రతినిధి అనంతపురం ఏప్రిల్ 16**

ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉమ్మడి అనంతపురం జిల్లాలో ప్రతిభ ఉన్న యువ క్రికెటర్లను గుర్తించి ప్రోత్సహించాలన్న లక్ష్యంతో అనంతపురం రూరల్ మండలంలోని కోడిమి గ్రామం కొడిమి జర్నలిస్ట్ కాలనీలో మచ్చా క్రికెట్ అకాడమీ నందు ఈనెల ఏప్రిల్ 26వ తేదీ నుంచి జిల్లాలోని క్రికెట్ నేర్చుకోవాలని క్రికెట్ లో ఉన్నత స్థానాలకు వెళ్లాలని ఆసక్తి ఉన్న చిన్నారులు జర్నలిస్టుల పిల్లలకు బాలురకు, మహిళా క్రికెట్ పై ఆసక్తి ఉన్న చిన్నారులకు ప్రత్యేక వేసవి ఉచిత క్రికెట్ శిక్షణ శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందని - మిగతా2లో

# అనంతలో ఉచిత క్రికెట్ శిక్షణ శిబిరం

-మొదటిపేజీ తరువాయి

మచ్చా రామలింగారెడ్డి రాష్ట్ర అధ్యక్షులు %ఞూౌజీఖ%, ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ చైర్మన్ ఏపీ స్పోర్ట్స్ డెవలప్మెంట్ ట్రస్ట్ (%ఞూాణు%) తెలిపారు.

జిల్లాలో రాష్ట్రస్థాయి జాతీయ స్థాయి క్రికెటర్లను తయారు చేయడమే లక్ష్యంగా ఆసక్తి కల యువ క్రికెటర్లకు క్రికెట్ నేర్చుకోవాలని ఆసక్తి ఉన్న పిల్లలను, వర్కింగ్ జర్నలిస్టు పిల్లలను ఉత్తమ క్రికెటర్లను తయారు చేయాలన్న లక్ష్యంతో వారికి మంచి శిక్షణ ఇచ్చి క్రికెటర్లుగా తయారు చేయాలన్న ఉద్దేశంతోనే జిల్లాలోని ప్రతిభ ఉన్న జర్నలిస్టు పిల్లలను, ఆసక్తి ఉన్న యువ క్రికెటర్లందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రతిభ ఉన్న వారిని గుర్తించేందుకు శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని మచ్చా రామలింగారెడ్డి తెలిపారు. 10సంవత్సరాల నుంచి 25సంవత్సరాలలోపు ఉన్న యువకులందరూ ఈ ఉచిత క్రికెట్ శిక్షణలో పాల్గొనవచ్చునని అందరూ ఉపయోగించుకోవాలని మచ్చా రామలింగారెడ్డి కోరారు.

రాష్ట్రంలో ఏ జిల్లాలో లేని విధంగా అనంతపురం జిల్లాలో కొడిమి జర్నలిస్టు కాలనీలో ఆసక్తిగల యువ క్రికెటర్లకు చిన్నారులకు జర్నలిస్టుల పిల్లల కోసం ప్రత్యేకంగా ఉచితంగా క్రికెట్ శిక్షణ శిబిరం నిర్వహించడం ఒక్క రూపాయి కూడా డబ్బు తీసుకోకుండా ఉచితంగా క్రికెట్ నేర్పించడం జరుగుతుందని రాష్ట్రంలో ఎక్కడ కూడా ఇటువంటి ఉచిత క్రికెట్ శిక్షణ లేదని మచ్చా రామలింగారెడ్డి అన్నారు. ఎక్కడ క్రికెట్ శిక్షణ జరిగిన డబ్బులు వసూలు చేస్తారని అన్నారు.

అటువంటిది జిల్లాలోని 14 నియోజకవర్గాల్లో ఉన్న ఉమ్మడి అనంతపురం జిల్లాలోని 10 సంవత్సరాల నుంచి 25 సంవత్సరాలు లోపు ఉన్న బాల బాలికల క్రికెటర్లు వర్కింగ్ జర్నలిస్టు పిల్లలందరికీ కొడిమిలో ఉచితంగా క్రికెట్ శిక్షణ ఇస్తున్నామని అన్నారు క్రికెట్ అంటే వ్యాపారంగా మారి




పేదవాడికి అందుబాటులో లేకుండా అయినటువంటి ఈ పరిస్థితుల్లో ఉచితంగా నేర్పించాలన్న సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని తీసుకున్నామని మచ్చా అన్నారు

ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రస్తుతమున్న సత్యసాయి జిల్లా అనంతపురం జిల్లాలో ఉన్న క్రికెట్ నేర్చుకోవాలని ఆసక్తి ఉన్న చిన్నారులందరూ వర్కింగ్ జర్నలిస్టు పిల్లలందరూ ప్రింట్ %ఢ% ఎలక్ట్రానిక్ మీడియా, చిన్న పత్రికలు, సబ్ ఎడిటర్ల పిల్లలు యూట్యూబ్ ఛానల్స్ పిల్లలు ఇతర మీడియాకు సంబంధించిన వారందరూ ఈ ఉచిత శిక్షణలో పాల్గొనవచ్చునని మచ్చా రామలింగారెడ్డి అన్నారు

క్రికెట్ కు అవసరమైన క్రికెట్ సామాగ్రి క్రీడాకారులకు ఏపీ స్పోర్ట్స్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఉచితంగా ఇస్తుందని మచ్చా రామలింగారెడ్డి తెలిపారుక్రికెట్ నేర్చుకోవాలని ఆసక్తి ఉన్న బాల బాలికలు ఈనెల 22వ తేదీ సాయంత్రంలోపు కొడిమి జర్నలిస్టు కాలనీలో క్రికెట్ అకాడమీలో నేరుగా వారి పేర్లను నమోదు చేసుకోవచ్చని ఆధార్ కార్డు ఉంటే చాలని మచ్చా తెలిపారు. ఉచిత క్రికెట్ శిక్షణ శిబిరం అనంతరం క్రికెటర్లకు సర్టిఫికెట్లు ప్రధానం చేయడం జరుగుతుందని మచ్చా రామలింగారెడ్డి అన్నారు సీనియర్ క్రికెటర్లతో క్రికెట్ శిక్షణ శిబిరాన్ని నిర్వహిస్తామని శిక్షణను ఇవ్వడానికి సీనియర్ క్రికెటర్లను ఎంపిక చేయడం జరిగిందని మచ్చా రామలింగారెడ్డి వివరించారు. క్రికెట్ నేర్చుకోవాలని ఆసక్తి గలవారు ఆధార్ కార్డు ఇచ్చి రిజిస్ట్రేషన్ చేసుకోవాలి ఈనెల 22 తారీకులోపు

కె.విజయరాజు %ఞూజీణూ, ఞూౌజీఖ% జిల్లా కార్యదర్శి కి కొడిమి జర్నలిస్ట్ కాలనీలో అప్లికేషన్లు ఇవ్వాలి.

సెల్ నెంబర్9490062555ఇతర వివరాలకు సంప్రదించవచ్చునని మచ్చా రామలింగారెడ్డి తెలిపారు

## రాష్ట్రాలకు పన్నుల వాటాలో 50 శాతం ఇవ్వాలి

-మొదటిపేజీ తరువాయి

డాక్టర్ వైవీ రెడ్డి ఉన్నప్పుడు రాష్ట్రాలకు ఇవ్వాల్సిన పన్నుల వాటాను తొలిసారిగా 32 శాతం నుంచి 42 శాతం వరకు పెంచుతూ సిఫార్సు చేశారు. ఆ తర్వాత 15వ ఆర్థిక సంఘం డాక్టర్ ఎన్కె సింగ్ ఉన్నప్పుడు 41 శాతం ఇచ్చారు. అయితే 42 శాతం సిఫార్సు చేసినా, వాస్తవంగా నిధులు వచ్చే సరికి అందులో 10 శాతం తగ్గుతుంది. అంటే మనకు నికరంగా వచ్చేది 32 శాతమే. ఎందుకంటే కేంద్రం సెస్సులు, సర్ఛార్జ్‌ల పేరుతో ఆ వాటాలో కోత పెడుతుంది. అందుకే మా పార్టీ నుంచి ఏం కోరామంటే, పన్నుల వాటాలో 50 శాతం ఇవ్వమని కోరాము. ఎందుకంటే, రాష్ట్రాలకు అవసరాలు, ఖర్చులు ఉంటాయి అని చెప్పాం. అందుకే కనీసం 50 శాతం ఇస్తే, 40 శాతం నిధులు వస్తాయి కాబట్టి.

**ఆ రాష్ట్రాలకు ప్రత్యేక బోనస్ ఇవ్వాలి:**

రాష్ట్రాలకు పన్నుల వాటా నిర్ధారణకు గతంలో 1971 జనాభా లెక్కలు తీసుకునే వారు. కానీ, ఇప్పుడు 2011 జనాభా లెక్కలు పరిగణలోకి తీసుకుంటున్నారు. అయితే పలు రాష్ట్రాలు అనేక విధానాల ద్వారా జనాభా తగ్గించాయి. దీంతో ఆయా రాష్ట్రాలకు ఇప్పుడు నష్టం జరుగుతోంది. కాబట్టి, కుటుంబ నియంత్రణ బాగా అమలు చేసి, జనాభా తగ్గించుకున్న రాష్ట్రాలకు ప్రత్యేకంగా బోనస్ ఇవ్వాలని కోరాం.

**2014-19 మధ్యలోనే రాష్ట్ర అప్పులు ఎక్కువ:**

రాష్ట్ర పునర్ వ్యవస్థీకరణ తర్వాత 14,15 ఆర్థిక సంఘాలు వచ్చాయి. 14వ ఆర్థిక సంఘం సమయంలో టీడీపీ, 15వ ఆర్థిక సంఘం ఉన్నప్పుడు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఉంది. ఒక కఠోర వాస్తవం ఏమిటంటే.. టీడీపీ ప్రభుత్వ హయాంలోనే 2014%-%19 మధ్యలోనే రాష్ట్ర అప్పులు దారుణంగా పెరిగాయి. కానీ, గత కొన్నేళ్లుగా ఒక సెక్షన్ ఆఫ్ మీడియా, వైయస్సార్‌సీపీ ప్రభుత్వంపై దారుణంగా దుష్ప్రచారం చేసింది. ఇంకా చేస్తోంది. రాష్ట్ర విభజన తర్వాత, టీడీపీ ప్రభుత్వ హయాంలోనే 2014%-%19 మధ్యలోనే ఎక్కువ అప్పు చేశారు. అప్పుడే అప్పు శాతం ఎక్కువ. 2019%-%24 మధ్య కోవిడ్ ఉన్నా, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో చేసిన అప్పు శాతం తక్కువ. ఆ లెక్కలు కేంద్ర ప్రభుత్వ విభాగాలే తేల్చి చెబుతున్నాయి. అన్నింటికీ పక్కాగా గణాంకాలు ఉన్నాయి. అయినా ఇష్టానుసారం అప్పుల లెక్కలు చెప్పారు. రూ.14 లక్షల కోట్లు అని, రూ.12 లక్షల కోట్లు అని నోటికొచ్చిన అంకెలు చెప్పారు.

**ఇప్పుడు వారంతా ఏమయ్యారు?:**

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఉన్నప్పుడు ప్రతి మంగళవారం అప్పు చేస్తున్నారని, రాష్ట్రం మరో శ్రీలంక అవుతోందని విషం చిమ్మారు. అదే పనిగా దుష్ప్రచారం చేశారు. మరి ఇప్పుడు వారంతా ఏమయ్యారు?. ఇప్పుడు ఈ ప్రభుత్వం అంత కంటే దారుణంగా ఎక్కువ అప్పు చేస్తోంది. పైగా, ఒక్క పథకం కూడా అమలు చేయడం లేదు. అదే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో కోవిడ్ ఉన్నా, ఒక్క పథకం కూడా ఆపలేదు.

**5 ఏళ్లలో ఏం కడతారు?:**

మనకు అధికారం ఇచ్చింది 5 ఏళ్లకా? అంత కంటే ఎక్కువా?. ఆ సమయంలో ఒక రాజధాని కడతారా? లేక ఒక నగరం కడతారా?. అసలు మనకున్న శక్తి ఎంత?. మన దగ్గర ఒక బైక్, ఒక కారు కొనే డబ్బులు ఉన్నప్పుడు విమానం కొంటానంటే ఎలా? ఇప్పుడు ఈ ప్రభుత్వం చేస్తోంది అదే. మరి ఆ అప్పు తిరిగి ఎవరు చెల్లించాలి. మా పార్టీ విధానం అప్పుడైనా, ఇప్పుడైనా ఒక్కటే. సామాన్యులు బాగుండాలి. వారు అభివృద్ధి చెందాలి. వారికి ప్రభుత్వ పథకాలు పక్కాగా అమలు కావాలి అని మాజీ ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ స్పష్టం చేశారు.

## ఎకరాల్లో అమరావతి మెగా రైల్వే స్టేషన్

**విజయవాడ :** దేశంలోనే అతి పెద్ద రైల్వే స్టేషన్ కి అమరావతి కేరాఫ్ అడ్రస్ గా మారబోతోంది. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిని దక్షిణ భారత దేశంలోనే అత్యంత ముఖ్యమైన స్టేషన్లలో ఒకటిగా మార్చబోతోంది రైల్వే శాఖ. దాదాపు 1500 ఎకరాల సువిశాల ప్రాంగణంలో మెగా రైల్వే స్టేషన్ ఏర్పాటు కానుంది. నెక్కల్లు-పెదపరిమి సమీపంలో ఈ స్టేషన్ ఉంటుంది.మెగా రైల్వే స్టేష్ తో పాటు.. దానికి అనుసంధానంగా రైల్వే లైన్లను నిర్మించేందుకు రైల్వే శాఖ ప్రతిపాదనలు సిద్ధం చేసింది. తొలి విడతలో ఖమ్మం జిల్లాలోని ఎర్రుపాలెం నుంచి అమరావతికి రైల్వే లైన్ నిర్మిస్తోంది. మొత్తం 56.53 కి.మీ. రైల్వే లైన్‌లో తొలి దశలో 27 కి.మీ. ఏర్పాటు చేయబోతున్నారు. దాములూరు-వైకుంఠపురం మధ్య కృష్ణానదిపై 3.2 కి.మీ. పొడవున రైల్వేబ్రిడ్జి నిర్మాణాన్ని కూడా చేపట్టబోతున్నారు. దీనికోసం తొలి దశలో 800 కోట్ల రూపాయలు ఖర్చు చేయబోతున్నట్టు తెలుస్తోంది. మొత్తంగా అమరావతి సెంట్రిక్ గా జరిగే రైల్వే పనులకోసం 2245 కోట్ల రూపాయలు ఖర్చు చేయబోతున్నారు. రాబోయే నాలుగేళ్లలో ఈ పనులన్నీ పూర్తి చేయాలని టార్గెట్ పెట్టుకున్నారు.ఉత్తరాదికి, మధ్య భారత దేశానికి, దక్షిణాదికి ఒక వారధిగా అమరావతి రైల్వే స్టేషన్ ఉండేలా ప్లాన్ చేస్తున్నారు. అమరావతి నుంచి దేశంలోని అన్ని ప్రముఖ నగరాలకు రైల్వే లైన్లు ఉంటాయి. బెంగళూరు, కోల్ కత, నాగపూర్, చెన్నై, హైదరాబాద్, ఢిల్లీ, దేశంలోని ఇతర నగరాలకు సైతం కనెక్టివిటీ పెంచుతారు. ఇక కార్గో టెర్మినల్ మరో ప్రత్యేకత. సరకు రవాణాకోసం రాష్ట్రంలోని ప్రధాన ఓడరేవులైన మచిలీపట్నం పోర్ట్, కాకినాడ, గంగవరం, కృష్ణపట్నం పోర్ట్ లతో అమరావతికి లింక్ ఏర్పాటు చేస్తారు. మల్టీ మోడల్ కమర్షియల్ కార్గో టెర్మినల్ ని ఎన్టీఆర్ జిల్లాలోని పరిటాల వద్ద ఏర్పాటు చేయబోతున్నారు.అమరావతి ప్రాంతంలో ఉన్న అమరలింగేశ్వర స్వామి ఆలయం, ఉండవల్లి కేవ్స్, అమరావతి స్థూపం, ధ్యాన బుద్ధ విగ్రహం.. ఇలా పర్యాటకంగా కూడా అమరావతి అభివృద్ధికి ఈ రైల్వే లైన్లు దోహదపడతాయని అంటున్నారు. అమరావతితోపాటు ఆంధ్రప్రదేశ్ లో 73 రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేస్తామని రైల్వే శాఖ ప్రకటించింది.అమరావతి నగరానికి రైల్వేలైన్ ను 2017-18లోనే కేంద్రం మంజూరు చేసింది. కానీ వివిధ కారణాల వల్ల అప్పట్లో అది సాధ్యం కాలేదు. పనులు కూడా ముందుకు కదల్లేదు. వైసీపీ ప్రభుత్వంలో అమరావతి అభివృద్ధి పూర్తిగా మూలన పడింది. తిరిగి ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో అమరావతి పనులు చకచకా ముందుకు కదులుతున్నాయి. ఈసారయినా అమరావతిలో శాశ్వత నిర్మాణాలు చేపట్టి, అభివృద్ధి అంటే ఏంటో చూపించి ఎన్నికలకు వెళ్లాలని సీఎం చంద్రబాబు ఆలోచిస్తున్నారు. అందుకే ఎన్నికలకు ముందుగానే అమరావతి రైల్వే ప్రాజెక్ట్ ని పూర్తి చేయాలని కేంద్రంపై ఒత్తిడి తెస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ పూర్తి స్థాయిలో అందుబాటులోకి వస్తే ఆంధ్రప్రదేశ్ రాజధానికి రైల్వే టెర్మినల్ ప్రధాన ఆకర్షణగా మారుతుంది. అమరావతి రైల్వే లైన్ నిర్మాణంపై కేంద్రం కూడా ఉత్సాహంగా ఉంది. ఇప్పటికే పలుమార్లు రైల్వే మంత్రి కూడా అమరావతి రైల్వే పురోగతిపై స్పందించారు.

## విశాఖ అభివృద్ధిపై స్పెషల్ ఫోకస్

**విశాఖపట్టణం :** రాష్ట్రంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరం వైజాగ్. రాష్ట్రం విడిపోయిన తర్వాత.. విశాఖ అభివృద్ధిపై ప్రభుత్వాలు స్పెషల్ ఫోకస్ పెట్టాయి. మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నాయి. పరిశ్రమలను ఆకర్షిస్తున్నాయి. ఐటీ కంపెనీలకు ఆహ్వానం పలుకుతున్నాయి. దీంతో విశాఖ చుట్టుపక్కల భూముల రేట్లు క్రమంగా పెరుగుతున్నాయి. ముఖ్యంగా కొన్ని ప్రాంతాల్లో భూములపై పెట్టుబడి పెడితే.. భవిష్యత్తు బంగారం అవుతుందని నిపుణులు చెబుతున్నారు..భోగాపురంలో అంతర్జాతీయ విమానాశ్రయం రాబోతుంది. దీంతో ఈ ప్రాంతం రియల్ ఎస్టేట్ పరంగా చాలా ముఖ్యమైనదిగా మారుతోంది. విమానాశ్రయానికి దగ్గరగా ఉన్నందున నివాస, వాణిజ్య స్థలాలకు డిమాండ్ పెరుగుతోంది. అనందపురం, తగరపువలస వంటి ప్రాంతాలు కూడా భోగాపురానికి సమీపంలో ఉండటంతో అభివృద్ధి చెందుతున్నాయి.మధురవాడ..ఇది విశాఖపట్నంలోని ప్రధాన ఐటీ హబ్. ఇక్కడ అనేక ఐటీ కంపెనీలు, విద్యా సంస్థలు ఉన్నాయి. ఉద్యోగులు, విద్యార్థుల కోసం నివాస స్థలాలకు డిమాండ్ ఎక్కువగా ఉంటుంది. గత కొన్నేళ్లుగా ఇక్కడ భూముల రేట్లు స్థిరంగా పెరుగుతున్నాయి. భవిష్యత్తులో కూడా ఇదే ట్రెండ్ కొనసాగే అవకాశం ఉంది.యెండాడ కూడా అభివృద్ధి చెందుతున్న ప్రాంతం. ఇక్కడ అనేక రెసిడెన్షియల్ ప్రాజెక్టులు వస్తున్నాయి. ఇది ఐటీ హబ్‌కు దగ్గరగా ఉండటంతో ఉద్యోగులకు అనుకూలమైన ప్రాంతంగా మారింది. ప్రశాంతమైన వాతావరణం, మంచి కనెక్టివిటీ ఈ ప్రాంతాన్ని ఆకర్షణీయంగా మారుస్తున్నాయి. ఈ ప్రాంతంలో భవిష్యత్తులో భూముల రేట్లు భారీగా పెరిగే అవకాశం ఉంది.గాజువాక, కూర్మన్నపాలెం.. గాజువాక ఒక పారిశ్రామిక ప్రాంతం. ఇక్కడ అనేక పెద్ద పరిశ్రమలు ఉన్నాయి. కూర్మన్నపాలెం కూడా గాజువాకకు దగ్గరగా అభివృద్ధి చెందుతోంది. ఈ ప్రాంతాలలో ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉండటంతో నివాస స్థలాలకు డిమాండ్ ఉంటుంది.పెందుర్తి, సబ్బవరం..ఈ ప్రాంతాలు నగరానికి కొంచెం దూరంగా ఉన్నప్పటికీ.. ఇక్కడ తక్కువ ధరలకు భూములు అందుబాటులో ఉన్నాయి. భవిష్యత్తులో నగర విస్తరణ జరిగే అవకాశం ఉండటంతో ఇక్కడ కూడా భూముల రేట్లు పెరిగే అవకాశం ఉందిఆనందపురం.. ఇది ఐటీ హబ్‌కు, భోగాపురం విమానాశ్రయానికి మధ్యలో ఉంటుంది. ఇక్కడ రెసిడెన్షియల్ ప్రాజెక్టులు

# అవసరాలు తీర్చండి

-మొదటిపేజీ తరువాయి

వచ్చిన 16వ ఫైనాన్స్ కమిషన్‌కు సచివాలయం మొదటి బ్లాక్ వద్ద ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వాగతం పలికారు. అనంతరం సచివాలయం మొదటి బ్లాక్‌లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను ఆర్థిక సంఘం ప్రతినిధులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వివరించారు. రాజధాని అమరావతి నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు, పోలవరం %-% బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు వంటి అంశాలపై ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను ఆర్థిక సంఘం ప్రతినిధులకు వివరించారు. రాజధాని విషయంలో రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలు వీడియో రూపంలో ప్రదర్శించి వివరించారు. రాష్ట్ర విభజన ప్రభావం, ఆర్థిక సవాళ్లు, 2014 తరువాత వృద్ధిరేటులో రాష్ట్రం సాధించిన ప్రగతి, ప్రవేశ పెట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ఆర్థిక సంఘానికి సీఎం వివరించారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం వికసిత్ భారత్ వైపు ప్రయాణిస్తోంది. ఒకప్పుడు దేశ వృద్ధి రేటు చూసి ప్రపంచం హేళన చేసేది. కానీ నేడు ప్రపంచం గర్వించే స్థాయిలో భారత్ వృద్ధి సాధిస్తోంది. నేడు మనం ప్రపంచంలో 5వ పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్నాం... 2028 నాటికి మూడవ స్థానానికి చేరుకుంటాం. 2047 నాటికి ప్రపంచంలో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మనం అభివృద్ధి చెందుతాం. మరోవైపు ప్రపంచ వ్యాప్తంగా భారతీయులు సాధిస్తున్న విజయాలు స్ఫూర్తివంతంగా ఉంటున్నాయి. సంస్కరణలు దేశ ముఖచిత్రాన్ని మార్చే ఫలితాలను ఇస్తున్నాయి. ఉమ్మడి ఏపీలో తెచ్చిన అనేక సంస్కరణలు అనేక మార్పులు తెచ్చాయి. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడు ఐటీని ప్రోత్సహించాం. మంచి ఫలితాలు వచ్చాయి. నేడు ఏఐ గురించి మాట్లాడుతు న్నాం. జనాభా విషయంలో కూడా మేం ఒక పాలసీ తీసుకున్నాం. జనాభా నియంత్రణ నుంచి జనాభా నిర్వహణ వైపు ఆలోచిస్తున్నాం. ఇది భారత దేశానికి కీలకమైన దశ. అమృత్ కాల్ అని చెప్పాలి. దేశం అతి గొప్ప విజయాలు సాధించేలా ఫైనాన్స్ కమిషన్ కీలక భూమిక పోషించాలి అని కోరుకుంటున్నా” అని సిఎం అన్నారు. అతిపెద్ద తీర ప్రాంతం కలిగిన ఆంధ్రప్రదేశ్ తూర్పు దేశాలకు గేట్‌వేగా ఉంది. 3 పారిశ్రామిక కారిడార్లు, విశాఖ-చెన్నయ్, చెన్నయ్-బెంగళూరు, బెంగళూరు-హైదరాబాద్ కారిడార్లు ఉన్నాయి. 6 పోర్టులు, 7 ఎయిర్ పోర్టులు ఉన్నాయి. దేశ ఎగుమతుల్లో 5.8 శాతం రాష్ట్రం నుంచే అవుతున్నాయి. బ్లూ ఎకానమి, ఐటీ, నాలెడ్జ్ ఎకానమి, క్వాంటమ్ వ్యాలీ, డ్రోన్,



ఐవోటీ, బ్లాక్ చెయిన్ వంటి నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవ డంలో రాష్ట్రం ముందుంది. గ్రీన్ హైడ్రోజన్, సోలార్, అమోనియా... ఇలా గ్రీన్ ఎనర్జీకి ఏపీ హబ్‌గా ఉంది. అటు హైదరాబాద్, బెంగళూరు, చెన్నయ్ వంటి నగరాలు అమరావతికి చేరువలో ఉన్నాయి. ఈ నాలుగు నగరాలను కలుపుతూ దక్షిణ భారత దేశం మరింత అభివృద్ధి చెందేలా ప్రణాళికలు సిద్ధం చేస్తే వికసిత్ భారత్ లక్ష్యంలో భాగం అవుతుంది. ప్రస్తుతం జీఎస్డీపీ రూ.18.25 లక్షల కోట్లు ఉండగా, 2028-29 నాటికి రూ.29.29 లక్షల కోట్లకు చేరుకోవాలనేది లక్ష్యం. ఇది సాకారం కావాలంటే 2029 కల్లా రూ.40 లక్షల కోట్ల పెట్టుబడులు రావాల్సి ఉంది. విభజనతో జాతీయ సంస్థలు, విద్య-వైద్య సంస్థలు, భారత ప్రభుత్వ సంస్థలు ఏపీకి లేకుండా పోయాయి. విభజన చట్టం షెడ్యూల్ 9 ప్రకారం 91 ప్రభుత్వ కంపెనీలు, కార్పొరేషన్లకు సంబంధించి రూ.1.63 లక్షల కోట్లు, అలాగే షెడ్యూల్ 10 కింద ఉన్న 142 సంస్థలకు చెందిన రూ.39,191 ఆస్తుల పంపకం అంశం రెండు రాష్ట్రాల మధ్య విభజన జరిగి పదేళ్లవుతున్నా ఇంకా పెండింగ్‌లోనే ఉంది. రాష్ట్రాభివృద్ధి కోసం కొత్తగా 19 పాలసీలు ప్రవేశపెట్టాం. ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ పాలసీ, ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ, ఎంఎస్ఎంఈ, మేరిటైమ్, క్లీన్ ఎనర్జీ, టూరిజం, ఎలక్ట్రానిక్స్ మ్యానుఫ్యాక్చరింగ్ పాలసీల ద్వారా పెద్దఎత్తున పెట్టుబడులు ఆకర్షించేందుకు ప్రయత్నిస్తున్నాం.

**ఇవీ ఆంధ్రప్రదేశ్ అవసరాలు..**

1. పోలవరం-బనకచర్ల అనుసంధానం
2. తాగునీటి ప్రాజెక్టులు
3. 5 పర్యాటక హబ్‌లు(అమరావతి, విశాఖపట్నం, అరకు, తిరుపతి, రాజమహేంద్రవరం) ఐఐటీ తిరుపతిలో ఇంక్యుబేషన్ సెంబర్, బుద్ధిస్ట్ సర్క్యూట్, అమరావతిలో జాతీయ మ్యూజియం, విశాఖపట్నంలో వరల్డ్ క్లాస్ కన్వెన్షన్ సెంటర్ ఏర్పాటు
4. నాలెడ్జ్ ఎకానమీలో భాగమైన క్వాంటమ్ వ్యాలీ ప్రాజెక్టు, స్కిల్ డెవలప్మెంట్, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్, 100 శాతం అక్షరాస్యత
5. పోర్టులు, ఫిషింగ్ హార్బర్లు, మల్టీ మోడల్ లాజిస్టిక్ పార్కులు, గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టులు, ఇన్‌ల్యాండ్ వాటర్ వేలు, రహదారులు
6. అమరావతి, విశాఖపట్నం, తిరుపతి రీజనల్ గ్రోత్ సెంటర్లు... ఈ ప్రాజెక్టులు చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి గ్రాంట్లు ఇచ్చేలా సిఫారసులు చేయాలని ఆర్థిక సంఘాన్ని ముఖ్యమంత్రి కోరారు.

## చర్చగా మారిన ఆర్పీ సిసోడియా బదిలీ వ్యవహారం

# ముక్కు సూటితనమే మైనస్సా

**విజయవాడ :** ఏపీ రెవిన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా బదిలీ వ్యవహారం అధికార వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. అధికారుల మధ్య ఆధిపత్య పోరులో భాగంగా సిసోడియాను అప్రధాన్య పోస్టుకు బదిలీ చేసినట్టు ప్రచారం జరుగుతోంది. గత నెలలో జరిగిన జిల్లా కలెక్టర్ల సమావేశంలో రెవిన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా సిసోడియా స్వాగతోపన్యాసం చేయాల్సి ఉన్నా ఆయన మాట్లాడలేదు.ఇటీవలి కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో ఆర్పీ సిసోడియా స్వాగతోపన్యాసం చేయకుండా కొందరు సిఎంఓ అధికారులు అడ్డు పడ్డారనే ప్రచారం జరిగింది. అప్పట్లోనే ఏపీ ఐఏఎస్ అధికారుల్లో ఏదో జరుగుతోందనే ప్రచారం జరిగింది. తాజాగా సిసోడియాకు స్థాన చలనం కలగడంతో అధికారుల మధ్య ఆధిపత్య పోరు చర్చనీయాంశంగా మారింది.పలువురు ఐఏఎస్ అధికారుల్ని బదిలీ చేస్తూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పోస్టింగ్ లేకుండా ఖాళీగా ఉన్న పలువురు అధికారులకు కూడా పోస్టింగ్ దక్కింది. వీరిలో వైసీపీ హయంలో చక్రం తిప్పిన అధికారులు కూడా ఉన్నారు. జగన్ హయంలో సిఎంఓలో పనిచేసిన అధికారులతో పాటు పలువురు కన్ఫర్డ్ ఐఏఎస్‌లకు పోస్టింగ్ దక్కింది. ఈ క్రమంలో స్పెషల్ సీఎస్‌గా ఉన్న అధికారిని అప్రధాన్య పోస్టుకు బదిలీ చేయడం అధికార వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.ప్రస్తుతం ఏపీ సీఎస్‌గా 1992 బ్యాచ్‌కు చెందిన విజయానంద్ ఉన్నారు. ఈ ఏడాది నవంబర్‌లో విజయానంద్ పదవీ విరమణ చేస్తారు. ప్రభుత్వం మరికొంత కాలం ఆయన పదవీ కాలాన్ని పొడిగించే అవకాశాలు లేకపోలేదు.

# ఒంటరిగా వెళ్లే మహిళలే టార్గెట్






- రూ. 32.40 లక్షలు విలువచేసే 36 తులాల బంగారు నగలు, 3 బైకులు స్వాధీనం
- చైన్ స్నాచర్ల ముఠాల పట్టివేత...
- నలుగురు అంతర్ జిల్లా చైన్ స్నాచర్ల ను అరెస్ట్ చేసిన అనంతపురము రూరల్, నాల్గవ పట్టణ పోలీసులు
- పేకాట, క్రికెట్ బెట్టింగ్, ఆన్లైన్ గేమింగ్ ల జోలికెళ్లి అప్పులపాలై చైన్ స్నాచర్లగా అవతారమెత్తి పోలీసులకు చిక్కిన వైనంలి
- బుధవారం విలేకరుల సమావేశం వివరాలను వెల్లడించిన జిల్లా ఎస్పీ పి.జగదీష్

**అంకుశం క్రైమ్ ప్రతినిధి అనంతపురం ఏప్రిల్ 16:** అనంతపురం జిల్లాలో ఒంటరి మహిళలే టార్గెట్ గా చైనీస్ క్యాచింగ్ పాల్పడుతున్న ఒక ముఠాను అనంతపురం జిల్లా పోలీసులు చాకచక్యంగా అరెస్టు చేశారు 32 లక్షల విలువైన 36 తులాల బంగారు నగలను మూడు బైకులను స్వాధీనం చేసుకున్నామని అనంతపురం జిల్లా ఎస్పీ పి జగదీష్ తెలిపారు అరెస్టుకు సంబంధించిన వివరాలను అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్అనంతపురం నగరంలోని పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో అరెస్టు వివరాలను ప్రకటించారు

**అరెస్ట్ అయిన నింధితుల వివరాలు**

కె.పంపాచారి ఏ నరేశ్, వయస్సు 34 సంలు., షేక్ షాకీర్, వయస్సు 27 సం.లు, కంబం నాగార్జున ఏ చిన్న, వయస్సు 24 సం.లు, షేక్ ఫజిల్ అహ్మద్ లో ఒక ముఠాగా ఏర్పడి దొంగతనాలకు పాల్పడ్డారని అనంతపురం జిల్లా ఎస్పీ పి జగదీష్ తెలిపారు

**ఒంటరిగా వెళ్లే మహిళల్ని టార్గెట్చేసి**

కె.పంపాచారి ఏ నరేశ్ ఒక్కడే చైన్ స్నాచింగులకు పాల్పడ్డాడు. టూవీలర్ పై ఇతనొక్కడే వెళ్లి శివారు కాలనీలు/ప్రాంతాలలో ఒంటరిగా వెళ్తున్న మహిళలు మెడలో ధరించిన బంగారు నగలును లాక్కొని అదే టూవీలర్ పై పరారు కావడం అలవాటుగా చేసుకున్నాడు. ఇలా... 2023 సంవత్సరం నుండీ కురుగుంట, మన్నీల, రాప్తాడు, కళ్యాణదుర్గం రోడ్డు, గణేష్ నగర్, లలితానగర్ , ఒకటో రోడ్డు, తదితర ప్రాంతాలలో ఇతనొక్కడే 10 చైన్ స్నాచింగులు చేశాడు. రెండవ ముఠాగా షేక్ షాకీర్ తో కలిసి బైకుపై వెళ్లి కళ్యాణదుర్గం రోడ్డు, ద్వారకా విల్లాస్ లలో 02 స్నాచింగులు... కంబం నాగార్జునతో కలిసి హెచ్చెల్సీ రోడ్డు, స్టాలిన్ నగర్, బి.కె.సముద్రం చెరువు, బి.కొత్తపల్లి గ్రామాలలో 04 స్నాచింగులు చేశారు. మొత్తం 16 కేసుల్లో కె.పంపాచారి ఏ నరేశ్ నిందితుడు కాగా... ఈ 16 కేసుల్లోనే 02 కేసుల్లో షేక్ షాకీర్ , 04 కేసుల్లో కంబం నాగార్జున నిందితుడిగా ఉన్నారు. ఈ ముగ్గురు కూడా 2023 నుండీ స్నాచింగు నేరాలకు పాల్పడ్డారు. అని ఎస్పీ జగదీష్ వివరించారు. అనంతపురం రూరల్ డీఎస్పీ వెంకటేశులు, అనంతపురము అర్బన్ డిఎస్పి శ్రీనివాస రావ్ పర్యవేక్షణలో సి.ఐ లు శేఖర్, సాయినాథ్, ఇస్మాయిల్, జయపాల్ రెడ్డి... ఎస్సైలు రాజశేఖర్ రెడ్డి, రాంబాబు మరియు హెడ్ కానిస్టేబుల్ గిరిబాబు, కానిస్టేబుళ్లు శివయ్య, పాండవ, ప్రసాద్ లు బృందంగా ఏర్పడి ఇదే పనిలో నిమగ్నమయ్యారు. పక్కా రాబడిన సమాచారంతో ఈ పోలీసు బృందాలు వెళ్లి రాచానపల్లి మరియు రాయల్ నగర్, సుఖదేవనగర్ లలో ఈ ముగ్గురు చైన్ స్నాచర్ల ముఠాను వేర్వేరుగా అరెస్టు చేశారు. అని ఎస్పీ జగదీష్ ప్రకటించారు

**ఈ ముఠా పాల్పడిన చైన్ స్నాచింగులు :**


అనంతపురము రూరల్ PS లో - 9 కేసులు, బుక్కరాయ సముద్రం PS - 2 కేసులు, ఇటుకలపల్లి PS -1 కేసు, అనంతపురము III టౌన్ PS - 3 కేసులు మరియు రాప్తాడు PS- 2. కేసు, అనంతపురము IV టౌన్ PS- 3 కేసు మొత్తం 19 కేసుల

అనంతపురము జిల్లాలో మహిళలను టార్గెట్ చేసి వారి మెడలో ధరించిన బంగారు చైన్ లను దొంగలిస్తున్న చైన్ స్నాచర్ల ముఠాలను పట్టుకున్న అనంతపురము రూరల్ సి.ఐ ఎన్.శేఖర్, అనంతపురము IV టౌన్ CI సాయినాథ్, CCS సి.ఐ లు ఇస్మాయిల్, జయపాల్ రెడ్డి, అనంతపురము Special Branch (SB) SI రాజశేఖర్ రెడ్డి, వారి బృందం మరియు, అనంతపురము రూరల్ SI కె.రాంబాబు మరియు సిబ్బంది, తదితరుల బృందాన్ని జిల్లా ఎస్పీ P .జగదీష్ అభినందించారు.

# బహుముఖ ప్రజ్ఞాశాలి కందుకూరి

- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

**అంకుశం ప్రతినిధి అమరావతి :ఏప్రిల్ 16:** కందుకూరి వీరేశలింగం పంతులు సంఘ సంస్కర్త, బహుముఖ ప్రజ్ఞాశాలి అని, సమాజంలోని దురాచారాలు, మూఢ విశ్వాసాలపై పోరాడిన విప్లవ యోధుడని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత కొనియాడారు. స్త్రీ అభ్యున్నతికి, మహిళా విద్యకు విశేష కృషి చేశారన్నారు. అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాటం చేసిన మహనీయుడు వీరేశలింగం పంతులన్నారు. ఈ మేరకు బుధవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. రాజమండ్రిలో 1848 ఏప్రిల్ 16న జన్మించిన కందుకూరి వీరేశలింగం గొప్ప సంఘ సంస్కర్త, బహుముఖ ప్రజ్ఞాశాలి అని కొనియాడారు. స్త్రీ విద్యకు అధిక ప్రాధాన్యమిచ్చారని, బాలికలకు పాఠశాలను ప్రారంభించారని తెలిపారు. అంటరాని తనానికి వ్యతిరేకంగా పోరాడుతూ, అణగారిన పిల్లలను అగ్రవర్ణాల పిల్లలతో కలిపి ఉచితంగా విద్యాబోధన చేసేవారన్నారు. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పోరాడుతూ, వితంతు పునర్వివాహాలను జరిపించారన్నారు. తెలుగు సాహిత్యానికి కందుకూరి వీరేశలింగం పంతులు ఎనలేని సేవ చేశారని మంత్రి కొనియాడారు. యువజన సంఘాల స్థాపన కూడా వీరేశలింగం తోనే మొదలయిందన్నారు. సమాజ సేవ కోసం హితకారిణి అనే ధర్మ సంస్థను స్థాపించి, తన యావదాస్తిని ఆ సంస్థకు రాసిచ్చారన్నారు. కందుకూరి వీరేశలింగం పంతులు 130 కి పైగా గ్రంథాలు రాశారన్నారు. వాటిలో రాజశేఖర చరిత్ర , సత్యరాజా పూర్వ దేశయాత్రలు ఎంతో ముఖ్యమైనవన్నారు. తెలుగు జాతి నవయుగ వైతాళికుడిగా కందూరి వీరేశలింగం పంతులు పేరుగాంచారన్నారు. కందుకూరి ఆశయ సాధనే లక్ష్యంగా అందరమూ కృషి చేద్దామన్నారు. నేటి యువతకు కందుకూరి వీరేశలింగం పంతులు మార్గదర్శులని, ఆయన ఆశయాలే వారికి లక్ష్యం కావాలని మంత్రి సవిత ఆ ప్రకటనలో తెలిపారు.



## నకిలీ అకౌంట్ లపై అప్రమత్తంగా ఉండాలి

- : సోషల్ మీడియాలో జిల్లా కలెక్టర్ మరియు ఉన్నతాధికారుల పేర్ల మీద నకిలీ అకౌంట్ లు సృష్టి
- : నకిలీ అకౌంట్లు, ఫోన్ల ద్వారా డబ్బులు వసూలుకు పాల్పడుతున్న గుర్తు తెలియని వ్యక్తులు
- : నిర్ధారించుకోకుండా ఎలాంటి డబ్బు పంపరాదు
- : జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్



**అంకుశం న్యూస్ అనంతపురం, ఏప్రిల్ 16 :** సోషల్ మీడియాలో జిల్లా కలెక్టర్ మరియు ఉన్నతాధికారుల పేర్ల మీద నకిలీ అకౌంట్ లు సృష్టించి.. నకిలీ అకౌంట్లు, ఫోన్ల ద్వారా డబ్బులు వసూలుకు గుర్తు తెలియని వ్యక్తులు పాల్పడుతున్నారని, నకిలీ అకౌంట్ లపై సహ ఉద్యోగులు, ప్రజలంతా అత్యంత అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, సూచించారు. సహ ఉద్యోగులైనా, తెలిసినవారైనా నిర్ధారించుకోకుండా ఎలాంటి డబ్బులు పంపరాదన్నారు. సోషల్ మీడియాలో జిల్లా కలెక్టర్ మరియు ఉన్నతాధికారుల పేర్ల మీద నకిలీ అకౌంట్ లు సృష్టించి డబ్బులు అడుగుతున్న విషయం తమ దృష్టికి వచ్చిందని, జిల్లాలో ఒక మున్సిపల్ కమిషనర్, ఒక తహసిల్దార్, ఇతర ఉన్నతాధికారుల నకిలీ అకౌంట్ లను సోషల్ మీడియాలో సృష్టించి డబ్బులు కావాలని అడగడం జరిగిందన్నార

## వాట్సాప్ గవర్నెన్స్పై విస్తృతంగా అవగాహన నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్




**అంకుశం ప్రతినిధిపుట్టపర్తి, ఏప్రిల్ 16:** ప్రతి ఒక్కరూ వాట్సాప్ గవర్నెన్స్ఉపయోగించుకునేలా కార్యక్రమ రూపకల్పన చేయాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లోని పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరంలో గ్రామ వార్డు సచివాలయాల ఆధ్వర్యంలో వాట్సాప్ గవర్నెన్స్పై ప్రజలకు విస్తృతంగా అవగాహన కార్యక్రమం నిర్వహించాలి అనే గోడపత్రికను జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ ఆవిష్కరించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.ఏప్రిల్ 15 తేదీ నుండి ప్రతి ఇంటికి మనమిత్ర కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి పౌరుడి ఫోనులో 9552300009 నెంబరు సేవ్ చేయించండి .రాష్ట్ర ప్రభుత్వం మనమిత్ర పేరిట వాట్సాప్ గవర్నెన్స్ను అమల్లోకి తెచ్చిందన్నారు. దీని ద్వారా ప్రస్తుతం ప్రభుత్వం 210 సేవలు కల్పిస్తున్నామని, మరో వారంలో రోజుల్లో ఈ సంఖ్య 250కి పెంచుతున్నామనమని, పక్షం రోజుల్లో 350 సేవలు అందించనున్నామన్నారు. రాబోయే రోజుల్లో దాదాపు 1000 రకాల సేవలను పౌరులకు అందించాలన్నదే ప్రభుత్వ ఆశయమన్నారు. పౌరులకు కావాల్సిన ధృవపత్రాలు కూడా వాట్సాప్ ద్వారా అందించనున్నామన్నారు. ఆధార్ అనుసంధానం, డిజీలాకర్ల ద్వారా తమ ధృవపత్రాలను ఏ కార్యాలయానికి వెళ్లకుండా కేవలం తమ ఫోనులో ఉన్న వాట్సాప్ గవర్నెన్స మనమిత్ర ద్వారా ఇట్టే క్షణాల్లో పొందే సదుపాయం దీనిద్వారా కల్పిస్తున్నామన్నారు. డిజిటల్ సర్టిఫికెట్ చట్టబద్ధమేనని అన్నారు. అధికారులు కూడా పౌరులు డిజిటల్ సర్టిఫికెట్లను చూపిస్తే మళ్లీ ఫిజికల్ సర్టిఫికెట్లు సమర్పించాలనే ఒత్తిడి చేసే పరిస్థితి ఉండదన్నారు. పౌరుడు సమర్పించిన డిజిటల్ సర్టిఫికెట్ అసలైనదా కాదా అనేది క్యూఆర్ కోడ్ ద్వారా తనిఖీ చేస్తే ఇట్టే తెలిసిపోతుందన్నారు. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా డిజిటల్ సర్టిఫికెట్ పౌరులు పొందుపరిస్తే మళ్లీ అధికారులు ఫిజికల్ సర్టిఫికెట్ సమర్పించమని ఒత్తిడి చేయరాదని కోరారు. మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ నంబరు 9552300009కు జిల్లాల్లో, క్షేత్రస్థాయిలో విస్తృత స్థాయిలో ప్రచారం కల్పించాలని భాస్కర్ కాటంనేని జిల్లా కలెక్టర్లను కోరారు. ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు కూడా దీనిపైన అవగాహన కల్పించాలన్నారు. ఎలావాడాలి, ఎలా ఉపయోగించుకోవాలి అనే దానిపైన అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అనపర్తి రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులను పరిశీలించిన ఎంపీ దగ్గుబాటి, ఎమ్మెల్యే నల్లమిల్లి.





**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్:** అనపర్తి మండలం అనపర్తి రైల్వే స్టేషన్ లో "అమృత్ భారత్" పథకం ద్వారా మంజూరు చేసిన 30 కోట్లు రూపాయలతో చేస్తున్న అభివృద్ధి పనులను పరిశీలించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు రాజమహేంద్రవరం ఎంపీ శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరి, అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, తూర్పుగోదావరి జిల్లా బిజెపి అధ్యక్షులు పిక్కి నాగేంద్ర, యువ నాయకులు నల్లమిల్లి మనోజ్ రెడ్డి. ఈ కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గ కూటమి నాయకులు, తెలుగు మహిళలు,అనపర్తి, బిక్కవోలు, పెదపూడి, రంగంపేట మండలాల కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్డీటీ సేవలు వెలకట్టలేనివి

బుద్ధి మాంద్యం పిల్లలకు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆత్మీయ పలకరింపు

కదిరి ఆర్డీటీ ప్రాంతీయ కార్యాలయాన్ని సందర్శించిన పరిటాల సునీత





**అంకుశం న్యూస్ అనంతపురం ఏప్రిల్ 16:** బుద్ధి మాంద్యం, మెదడు పక్షవాతానికి గురైన పిల్లల విషయంలో ఆర్డీటీ సంస్థ అందిస్తున్న సేవలు వెలకట్టలేనివని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. తిరుపతి నుంచి తిరుగు ప్రయాణంలో భాగంగా ఆమె కదిరి సమీపంలోని ఆర్డీటీ ప్రాంతీయ కార్యాలయాన్ని సందర్శించారు. అక్కడున్న బుద్ధి మాంద్యం, మెదడు పక్షవాతాని గురైన పిల్లల సంరక్షణ కేంద్రాన్ని ఆమె పరిశీలించారు. పిల్లలకు ఎలాంటి సౌకర్యాలు ఉన్నాయి.. సిబ్బంది ఎంత మంది ఉన్నారు.. వారికి ఎలాంటి సేవలందుతున్నాయి వంటి అంశాలను స్వయంగా పరిశీలించారు. అలాగే అక్కడి పిల్లలతో మమేకమవుతూ చాలా సేపు ఆ కేంద్రంలో గడిపారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ మనకు శరీరంలో ఏ అవయం లేకపోయినా జీవించవచ్చు కానీ.. మెదడు పని చేయకపోతే కచ్చితంగా మరొకరి సహాయం అవసరముంటుందన్నారు. కనీసం వారి పనులు వారు కూడా చేసుకోలేని పరిస్థితి ఉంటుందన్నారు. బుద్ధిమాంద్యం పిల్లలైతే కనీసం స్వీయ కార్యక్రమాలు చేసుకోగలుగుతారు కానీ.. మెదడు పక్షవాతానికి గురైన వారికి కచ్చితంగా ఇంకొకరి సాయం కావాలన్నారు. ఇలాంటి ఎంతో మంది పిల్లల్ని ఆర్డీటీ చేరదీసి.. వారి సంరక్షణ చూసుకోవడం ఎంతో గొప్ప విషయమన్నారు. ఆర్డీటీ సంస్థకు ఏమిచ్చినా ఈ రుణం మాత్రం తీర్చుకోలేమన్నారు. ఇక్కడి సిబ్బంది కూడా పిల్లల విషయంలో తీసుకుంటున్న శ్రద్ధ, ఓపికను అభినందించాల్సిందేనని ఎమ్మెల్యే సునీత అన్నారు...

## కార్బైడ్ రహిత పండ్ల వినియోగంతో ప్రజారోగ్యాన్ని కాపాడదాం

- ఆహార సురక్షణ మరియు ప్రమాణాల చట్టం-2006 పటిష్టంగా అమలు చేయాలి
- జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్



**అంకుశం ప్రతినిధిపుట్టపర్తి, ఏప్రిల్ 16:** శ్రీ సత్య సాయి జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో రైతులకుకార్బైడ్ రహిత పండ్ల వినియోగంతో ప్రజారోగ్యాన్ని కాపాడదాం, అని జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లోని ఆయన చాంబర్ నందు ఆహార సురక్షణ మరియు ప్రమాణాల చట్టం-2006 అమలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ వినియోగదారులకు, పండ్ల వర్తులకు తెలియజేయడమే ఏమనగా మామిడి, అరటి, బొప్పాయి, దానిమ్మ పండ్లు క్యాల్షియం కార్బైడ్ మరియు ఇతర హానికర రసాయనాలతో కృత్రిమంగా పరిపక్వత చెంది వాటి వినియోగం వలన ప్రజలలో వివిధ ఆరోగ్యసమస్యలుఉత్పన్నమవుతాయి తెలిపారు. క్యాల్షియం కార్బైడ్ ఉపయోగించి ఎవరైనా పండ్ల వ్యాపారాలు కృత్రిమంగా మగ్గబె డుతున్నట్లు మరియు అమ్మకం చట్టరీత్యా శిక్షింపబడే నేరం అందుకు ఆరు నెలలు వరకు జైలు శిక్ష మరియు 1,00,000 రూపాయల వరకు జరిమానా విధించబడును ఎవరైనా పండ్ల వ్యాపారులు కృత్రిమంగా మగ్గ పెడుతున్నట్లు అనుమానించిన వెంటనే ఆహార భద్రత అధికారులకు ఫిర్యాదు చేయవలసిందిగా మనవి మొబైల్ నెంబర్ 9441463315. అసిస్టెంట్ ఫుడ్ కంట్రోల్ ఆఫీసర్ జానకి రామయ్య కాలనీ, పుట్టపర్తి కార్యక్రమంలో ఫుడ్ సేఫ్టీ అధికారులు పి. తస్లిమా, ఎస్ రామచంద్ర గౌడ్, జిల్లా వ్యవసాయ అధికారి ఏ సుబ్బారావు, ఉద్యానవన శాఖ అధికారి చంద్రశేఖర్, మున్సిపాలిటీ కమిషనర్ ప్రహల్లాద, ఆర్డీవో తదితరులు పాల్గొన్నారు.

# మోడీ సర్కార్ రాష్ట్రాలహక్కులను బాధ్యతలను హరిస్తుంది

- తమిళనాడు సీఎం నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం.
- అమరావతి నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం చేసిన అప్పులపై స్పష్టత ఇవ్వాలి.
- రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి చర్యలు చేపట్టాలి.
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ.

**అంకుశం ప్రతినిధిచిత్తూరుబీ ఏప్రిల్ 16:** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల హక్కులు బాధ్యతలను హరించే విధంగా ప్రవర్తిస్తుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ ఆరోపించారు. బుధవారం చిత్తూరులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాలకు ఆర్ఎస్ఎస్ భావాలన్న వ్యక్తులను గవర్నర్లు గా నియమించి ఆ రాష్ట్రాలకు సంబంధించి రాజ్యాంగబద్ధంగా సమకూరే హక్కులను భగ్నం చేసే విధంగా ప్రయత్నిస్తుందని తీవ్ర స్థాయిలో మండిపెట్టారు. ఈ విషయంగా తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ నిర్ణయాన్ని సిపిఐ స్వాగతిస్తున్నట్లు చెప్పారు. తమిళనాడు అసెంబ్లీలో ఆమోదించబడిన అనేక బిల్లులను ఆ రాష్ట్ర గవర్నర్ అనేక సంవత్సరాలుగా తొక్కి పెట్టడం శోచనీయమన్నారు. ఈ వ్యవహారపరంగా తమిళనాడు ముఖ్యమంత్రి సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ కురియన్ జోసెఫ్ నేతృత్వంలో ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేయనట్లు ప్రకటించడం గొప్ప పరిణామన్నారు. ఈ విషయంగా దేశవ్యాప్తంగా చర్చ జరగాల్సిన అవసరం ఉందని చెప్పారు. రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణానికి చేసిన అప్పులపై రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అమరావతి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వగ్రాంట్ ఎంతుందో అన్న విషయాలపై ప్రజలకు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ప్రభుత్వంపై ఉందన్నారు. గతంలో అమరావతికి ఖర్చయ్య నిధుల పరంగా రాష్ట్ర ప్రజలపై ఎలాంటి భారం పడదని ముఖ్యమంత్రి ప్రకటించారని, అయితే ఇందుకు చేసిన 62 వేల కోట్ల అప్పులను ఎలా కడతారో ప్రజలకు తెలపాలన్నారు. గతంలో వైసీపీ ప్రభుత్వం మూడు రాజధానుల విషయాన్ని సిపిఐ వ్యతిరేకిచ్చిందని, ప్రస్తుత కూటమి ప్రభుత్వం రాజధాని




అమరావతి నిర్మాణానికి చేసి62 వేల కోట్ల అప్పుల విషయంగా రాష్ట్ర ప్రజలకు వివరణ ఇవ్వాలి అన్నారు. రాష్ట్రంలో కేవలం విజయవాడ విశాఖపట్నం అభివృద్ధి పైనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధి చెందే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. ఉత్తరాంధ్ర రాయలసీమ ప్రాంతాల్లో నేటికీ అనేక సమస్యలతో సతమతమవుతున్నాయని ,ఈ ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి ఈ ప్రాంతాల అభివృద్ధి చేసే విధంగా కార్యచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ముఖ్యంగా రాయలసీమ ప్రాంతంలో ఉపాధి అవకాశాలు లేక నిరుద్యోగ యువత ఇబ్బంది పడుతున్నారని, కడపలో స్టీల్ ఫ్యాక్టరీని నాలుగు సార్లు శంకుస్థాపన చేసిన ఘనత దేశంలో ఎక్కడా లేదన్నారు. ఇకనైనా ఈ ప్రభుత్వం చొరవ తీసుకొని స్టీల్ ప్లాంట్ నిర్మాణానికి చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సొంత జిల్లాలో అనేక సహకార సంస్థలు మూతపడ్డాయని తద్వారా అనేకమంది ఉపాధి కరువైందన్నారు. తక్షణమే మూతపడ్డ సహకార సంస్థల కు జీవం పోసే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం పరంగా గతంలో కల్తి నెయ్యి , ప్రస్తుతం గోశాలలో గోవుల మృతి వంటి వ్యవహారాలను రాజకీయ పార్టీలు భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ప్రవర్తిస్తున్నాయని ఇది చాలా బాధాకరం అన్నారు. తమ రాజకీయ లబ్ధి కోసం భక్తుల మనోభావాలతో చలగాట మారడం భావ్యం కాదన్నారు. ప్రజా సమస్యలపై సిపిఐ ఎప్పుడు రాజీలేని పోరాటం చేస్తున్నదని, ఇటీవల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టే ప్రజావ్యతిరే కార్యక్రమంలో పై త్వరలోనే పెద్ద ఎత్తున సిపిఐ ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం జరుగుతుందని తెలిపారు. విలేకరుల సమావేశంలో జిల్లా సిపిఐ కార్యదర్శి యస్.నాగరాజు, నగర కార్యదర్శి గోపి ఇతర సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ అదనపు ఇన్కమ్ టాక్స్ కార్యాలయం వద్దదర్నా

- సోనియాగాంధీ, రాహుల్ గాంధీల పై పెట్టిన కేసులు ఉపసంహరించుకోవాలి

**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్:** నేషనల్ హెరాల్డ్ పత్రిక కేసులో కాంగ్రెస్ పార్టీ అధినేత సోనియాగాంధీ, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, శ్యామ్ పిట్రోడా, పాత్రికేయులు సుబేధన్ ల పై ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ అన్యాయంగా వారి పై ఛార్జ్ షీట్ వేయడం పై ఏఐసీసీ ఇచ్చిన పిలుపు మేరకు పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆదేశం ప్రకారం బుధవారం రాజమండ్రి లోని కేంద్ర ప్రభుత్వ అదనపు ఇన్కమ్ టాక్స్ కార్యాలయం వద్ద ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఛైర్మన్ కామన ప్రభాకరరావు నేతృత్వంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కామన మాట్లాడుతూ కేంద్రం లోనీ బిజెపి ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ నేతలు పై ఈడీ, సిబిఐ డిపార్ట్మెంట్ లను ఉపయోగించి తప్పుడు కేసులు వేసి భయపెట్టాలని చూస్తున్నారని రాహుల్ గాంధీ ప్రజలలో రోజు రోజుకి బలపడుతుండడం తో ప్రధాని మోడీ తప్పుడు కేసులు నమోదు చేస్తున్నారని పేర్కొన్నారు. ఇటివల గుజరాత్ రాష్ట్రంలో జరిగిన ఏఐసీసీ సమావేశం నిర్వహించిన తర్వాత అక్కడ కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అయినట్లు తెలిసి మోడీ సర్కారు కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నదనీ పేర్కొన్నారు. ఈ నిరసన కేవలం ఆరంభం మాత్రమేనని




రాబోయే రోజుల్లో మహా పోరాటాలు చూస్తారని పేర్కొన్నారు. తక్షణం సోనియాగాంధీ, రాహుల్ గాంధీల పై పెట్టిన కేసులు ఉపసంహరించుకోవాలని కామన డిమాండ్ చేశారు. అనంతరం అదనపు ఆదాయ పన్నుల శాఖ కమిషనర్ కు వినతి పత్రమును అందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మార్టిన్ లూథర్, డాక్టర్ వడయార్, అబ్దుల్లా షరీఫ్, పట్నాల శ్రీనివాస్, తాడాల కొండరాజు, మగ్గం జాకబ్ రాజు, కుచ్చు బాబీ, వల్లభదాస్ చిన్న, బెజవాడ రంగ, చంద్రరావు, దేవత సుధాకర్, చౌదరి, సత్యనారాయణ, సురేష్, బిల్డర్ బాబీ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మరో 25ఏళ్లు టీడీపీదే అధికారం..





- ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్
- ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్
- హౌసింగ్ లో అక్రమాలు, భూదోపిడీలపై ఆగ్రహం

**అంకుశం న్యూస్ అనంతపురం ఏప్రిల్ 16:** గతంలో ఎన్నడూ లేని విధంగా ఆంధ్రప్రదేశ్లో మరో 25 ఏళ్లు తెలుగుదేశం పార్టీ కచ్చితంగా అధికారంలో ఉంటుందని.. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ఇవాళ అర్బన్ టిడిపి కార్యాలయంలో ప్రజా దర్బార్-కార్యకర్తలు, ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ కాలనీల నుంచి ప్రజలు వచ్చి తమ సమస్యలను చెప్పుకున్నారు. కొందరు వికలాంగులు తమ సమస్యలు చెప్పుకునేందుకు రాగా ఎమ్మెల్యే కార్యాలయం నుంచి కిందకు వచ్చి వారి నుంచి వినతుల స్వీకరించారు. మరోసారి మీరు ఇలా ఇబ్బంది పడే అవకాశం లేకుండా సమస్యలు పరిష్కరిస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఎక్కువగా హౌసింగ్, రెవెన్యూ సమస్యలపై అర్జీలు వచ్చాయన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ గత ఐదేళ్లలో ఇళ్లు నిర్మిస్తామని చెప్పి పేదల నుంచి డబ్బులు వసూలు చేశారని వారికి ఒక్క ఇల్లు కూడా ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. మరోవైపు టిడ్కో ఇళ్లు తెలుగుదేశం పార్టీ హయాంలో నిర్మిస్తే వాటికి కూడా 20 నుంచి 50 వేల రూపాయలు వసూలు చేసి ఇళ్లు ఇవ్వకుండా మోసం చేశారన్నారు. త్వరలోనే అర్హులైన అందరికీ ఇళ్లు నిర్మించి ఇస్తామన్నారు. టిడ్కో ఇళ్లు కూడా అసలైన లబ్ధిదారులకు అందుతాయన్నారు. గతంలో అధికారాన్ని అడ్డం పెట్టుకొని ఇష్టానుసారం భూ ఆక్రమణలు చేశారని..డబుల్ రిజిస్ట్రేషన్లు, కబ్జాలకు పాల్పడ్డారని విమర్శలు చేశారు. వీటన్నింటిపై తమకు ఫిర్యాదులు వచ్చాయని వెంటనే వీటిని కలెక్టర్, ఇతర రెవిన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా చూస్తామన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన పది నెలల్లోనే ప్రజల మన్నన పొందిందన్నారు. గత ఐదేళ్లలో నిర్వీర్యమైన వ్యవస్థలను ముఖ్యమంత్రి చంద్రబాబు చక్కదిద్దారని ప్రజలకు తెలుగుదేశం ప్రభుత్వం పై ఒక నమ్మకం ఏర్పడిందన్నారు. మా పై నమ్మకంతోనే ప్రజలు తమ వద్దకు వస్తున్నారని.. కచ్చితంగా ప్రజా సమస్యల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యత ఉంటుందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి సరిపుటి రమణ, కార్పొరేటర్ బాలాంజనేయులు, టిడిపి తెలుగు భాష సంఘం నాయకుడు పొట్లూరి హరికృష్ణ, మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ పి ఎల్ ఎన్ మూర్తి, బీసీ సెల్ నగర అధ్యక్షుడు గోపాల్ గౌడ్, మాజీ కార్పొరేటర్ రాజారావు, మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సైఫుద్దీన్,క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు స్వామి దాసు, మైనార్టీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి జేయం బాషా, టిడిపి నాయకులు వేలూరు మారుతి నాయుడు, ఓంకార్ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, సికిందర్ టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాయవరంలో కేబుల్ ఆపరేటర్ పై ఫోక్సో కేసు నమోదు-ఎస్సై సురేష్ బాబు

**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్:** ఓ బాలికపట్ల అసభ్యంగా ప్రవర్తించిన కేసులో ఓ వ్యక్తిపై రాయవరం పోలీస్ స్టేషన్లో ఫోక్సో కేసు నమోదయింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రాయవరం మండలంలో ఒక గ్రామానికి చెందిన పదకొండేళ్ల చిన్నారిపై అదే గ్రామానికి చెందిన స్థానిక కేబుల్ ఆపరేటర్ గా పనిచేస్తున్న తేతలి శ్రీనివాసరెడ్డి (50) సోమవారం రాత్రి అసభ్యంగా ప్రవర్తించాడని ఈ విషయం ఆ బాలిక తల్లికి చెప్పడంతో ఆమె మంగళవారం రాయవరం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో శ్రీనివాసరెడ్డిపై పోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సురేష్ బాబు తెలిపారు.



## ఏప్రిల్ 19 నుంచి 21 వరకు నున్న గీతమందిరంలో మహా సంప్రోక్షణ కుంభాభిషేకం

శ్రీ పరిపూర్ణానందగిరి స్వామి ఆధ్వర్యంలో మూడు రోజులపాటు విశేష కార్యక్రమాలు



**అంకుశం న్యూస్ విజయవాడ ఏప్రిల్ 16 :**విజయవాడ రూరల్ మండలం నున్నలోని గీతామందిరంలో ఈ నెల 19వ తేదీ నుంచి 21వ తేదీ వరకు మహా సంప్రోక్షణ కుంభాభిషేకం నిర్వహించనున్నట్లు గీతా మందిర భక్త బృంద కమిటీ సభ్యులు తెలిపారు. గీతా మందిరంలో శ్రీకృష్ణ పరమాత్ముని విగ్రహం ప్రతిష్టించి పుష్కరకాలము పూర్తయినందున ఈ మహా సంప్రోక్షణ కుంభాభిషేకం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గీత మందిరం మహా సంప్రోక్షణ కుంభాభిషేక క్రతువుని హనుమాన్ చాలీసా పారాయణంతో కమిటీ సభ్యులు బుధవారం ప్రారంభించారు. అనంతరం సభ్యులు నున్నలోని విలేకరుల సమావేశంలో కమిటీ సభ్యులు మహా సంప్రోక్షణ కుంభాభిషేకం వివరాలను వెల్లడించారు. శ్రీ మహర్షి సద్గురు మలయాళ స్వామి వారి దివ్యాశీసులతో ఏర్పేడులోని శ్రీ వ్యాసాశ్రమ పీఠాధిపతి శ్రీ పరిపూర్ణానందగిరి స్వామి వారి ఆధ్వర్యంలో అర్చక స్వామి రొంపిచర్ల దత్తు స్వామి మూడు రోజులపాటు ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు చెప్పారు. 19వ తేదీన గోపూజతో కుంభాభిషేక క్రతువు ప్రారంభమవుతుందని చెప్పారు. అలాగే 21న శ్రీ శ్రీనివాస కళ్యాణ మహదాశీర్వచనం ఉంటుందన్నారు. చివరి రోజున నిర్వహాక కమిటీ ఆధ్వర్యంలో అన్న సంతర్పణ ఏర్పాటు చేసినట్లు వారు వివరించారు.

## చెత్త నుండి విద్యుత్ ప్లాంట్ ను వ్యతిరేకిస్తూ కలెక్టర్ కి వినతి పత్రం అందించిన మాజీ ఎమ్మెల్యే సత్తి



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్:** బిక్కవోలు మండలం కాపవరం గ్రామ పరిధిలో బలభద్రపురం గ్రామానికి అత్యంత సమీపంగా ఏర్పాటు చేయనున్న చెత్త నుండి విద్యుత్తు తయారీ ప్లాంట్ ని వ్యతిరేకిస్తూ బలభద్రపురం గ్రామస్తులు తరపున బలభద్రపురం గ్రామ వైయస్ఆర్సీపీ నాయకులు అనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త , మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం రాజమహేంద్రవరం కలెక్టర్ కార్యాలయంలో తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ని కలసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఈ ప్లాంట్ ఏర్పాటు వలన కలిగే అనారోగ్య సమస్యలు, చెత్త తరలించే వాహనాలు తిరగడం వల్ల వచ్చే ట్రాఫిక్ సమస్యలు తో పాటు పలు అంటు వ్యాధులు ప్రబలడానికి ఉన్న అవకాశాలను కలెక్టర్ కు మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి వివరించారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ అన్ని అంశాలను ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు. కలెక్టర్ ని కలిసిన వారిలో (బలభద్రపురం గ్రామ పార్టీ కన్వీనర్) కొవ్వూరి వెంకటరామారెడ్డి , (ఎస్సీ విభాగం నాయకులు) గుబ్బల లాజర్ బాబు, పార్టీ నాయకులు సబ్బెళ్ళ వీర రాఘవరెడ్డి, పడాల వెంకటరెడ్డి (మిఠాయి) తదితరులు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ (వైయస్ఆర్సీపీ) నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనపర్తిలో "ప్రజా సమస్యలపై పిర్యాదుల స్వీకరణ" కార్యక్రమం నిర్వహించిన ఎమ్మెల్యే నల్లమిల్లి.



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్:** అనపర్తి మండలం అనపర్తి రజక కమ్యూనిటీ హాల్ లో "ప్రజా సమస్యలపై పిర్యాదుల స్వీకరణ" కార్యక్రమం నిర్వహించి ప్రజల వద్ద నుండి పలు అంశాలపై పిర్యాదులు స్వీకరించిన అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లి మాట్లాడుతూ నేటి "ప్రజా సమస్యలపై పిర్యాదుల స్వీకరణ" కార్యక్రమంలో 26 వినతులు వచ్చాయని తెలిపారు.ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు గ్రామాల నుండి ప్రజలు త్రాగునీరు, విద్యుత్, రోడ్లు తదితర సమస్యలను తెలియచేసారు. ప్రజా సమస్యలు పరిష్కారం కోసం వినతులను ఆయా శాఖ అధికారులతో మాట్లాడి తక్షణమే పరిష్కారించే దిశగా ఆదేశాలు జారీ చేయడం జరిగిందని,ప్రజా సమస్యల పరిస్కారం చేయడం కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల సంబంధిత అధికారులు, అనపర్తి నియోజకవర్గం కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గర్భిణీలకు సామూహిక శ్రీమంతాలు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నల్లమిల్లి

- చిన్నారులకు అన్న ప్రసానలు చేసిన ఎమ్మెల్యే



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్:** అనపర్తి మండలం అనపర్తిలో అంగన్వాడీ కేంద్రం లో "పోషణ్ పక్వాడ" కార్యక్రమంలో భాగంగా మొక్కను నాటి, గర్భిణీలకు సామూహిక శ్రీమంతాలు, చిన్నారులకు అన్న ప్రసానలు చేసిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, అనపర్తి మండల కూటమి నాయకులు.

## బిజెపి క్రియాశీల సభ్యత్వాల గురించి, భవిష్యత్తు కార్యాచరణ గురించి బిజెపి క్రియాశీల సభ్యులతో సమావేశమైన ఎంపీ, ఎమ్మెల్యే




**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్:** అనపర్తి ఎస్.ఎన్.ఆర్ ఫంక్షన్ హాల్ లో రాజమహేంద్రవరం పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని అనపర్తి నియోజకవర్గ బిజెపి క్రియాశీల సభ్యత్వాల గురించి, భవిష్యత్తు కార్యాచరణ గురించి బిజెపి క్రియాశీల సభ్యులతో కలిసి నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు, రాజమహేంద్రవరం ఎంపీ శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరి, తూర్పుగోదావరి జిల్లా బిజెపి అధ్యక్షులు పిక్కి నాగేంద్ర తో కలిసి పాల్గొన్ని,ప్రసంగిస్తున్న అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. ఈ కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గ బిజెపి క్రియాశీల సభ్యులు పాల్గొన్నారు.